# పెద్దలకు మాత్రమే



పొట్టేముత్యాల వనజ

## తగినది

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

## సెంటర్ సెన్సేషన్

"రాధ మీకేమవుతారండీ!"

సీట్‌కింద— సూట్‌కేస్ పెడుతున్న— పరిమళ— ఆ మాటతో ఠక్కున తలెత్తి చూసింది.

చిలిపి కనులతో— తనవంకే చూస్తున్న ఆరడుగుల అందగాడు నీట్‌గా టక్ చేసుకుని— చక్కగా.. నార్త్ ఇండియన్‌లా వున్నాడు...

"నాకు తెలిసిన రాధలు ముగ్గురున్నారు.

మేనత్త కూతురు అనురాధ... కజిన్ రాధ... నా డియరెస్టు ఫ్రెండ్ రాధారాణి— మీరడిగేదెవరి గురించీ" అంది.

"ఐమీన్... హీరోయిన్ రాధ — మీకూ— ఆమెకీ దగ్గర పోలిక లుంటేనూ..."

ఆ మాటకి... సన్నగా స్మయిల్ చేసి... కాదని తల అడ్డంగా వూపి భూమి చదవడంలో నిమగ్నమైంది.

కిటికీలో తలలు పెట్టి— పరుగెదుతున్న— చెట్లూ— పుట్టలని... ఆసక్తితో వీక్షిస్తున్న పిల్లలిద్దర్నీ... వాటీజ్ యువర్ నేమ్ అంటూ పలుకరిస్తూ... దగ్గరికి తీసుకుని ముద్దుచేస్తూ...

"మీ పిల్లలిద్దరూ... చాలా ముచ్చటగా వున్నారు... ట్విన్సా..."

"ఊహు" అంది— వీక్లీలోంచి తలెత్తకుండానే!

"హిల్స్ కొచ్చారా!"

"కాదండీ! హాలీడేస్ కదా! పిల్లల్ని తీసుకుని మా పుట్టింటికొచ్చాను."

"అయితే— మీది తిరుపతన్న మాట! అదృష్టవంతులు

రోజూ— ఆ ఏడుకొండలవాడ్ని దర్శనం చేసుకుంటూ వుంటారు."

"మీరెక్కడ దిగుతున్నారండీ!"

"హైదరాబాద్!"

"మాదీ హైదరాబాదేనండీ! నా పేరు కళ్యాణ్. మా ఆఫీస్ బ్రాంచ్‌ని ఇన్స్పెక్షన్ చెయ్యడానికొచ్చాను."

అతడి దగ్గర ఇద్దరు అసిస్టెంట్స్... సర్! సర్! అంటూ వినయ విధేయతలతో అడుగులకి మడుగులొత్తుతూ— ఫైల్స్ చూస్తూ వుంటే! అప్పుడే అనుకుంది తను... ఇతడో పెద్ద ఆఫీసరై వుంటాడని!

ఏదో స్టేషన్లో ఆగింది... ట్రైన్!

వద్దు వద్దన్నా వినకుండా— క్యాడ్‌బరీస్ చాక్లెట్స్... బిస్కెట్ ప్యాకెట్స్ కొనిపెట్టాడు... పిల్లలకి.

కడప దాటగానే— పిల్లలిద్దర్నీ పడుకోబెట్టి— తనూ పడుకుంది... కింద బెర్త్‌పై!

సరిగ్గా అతడూ ఆమె ఎదురు బెర్త్‌పై పడుకుని... పరిమళ వంకే చూస్తూ...

"మీ హజ్‌బెండ్ ఏం చేస్తుంటారండీ!" మెల్లగా అడిగాడు.

"ఇంజనీర్!"

"మీరెక్కడుంటున్నారు..." చెప్పింది.

"ఇద్దరూ... పాపలేనా" గుసగుసగా అన్నాడు.

ఔనని తలూపింది.

"నాకు... ఇద్దరూ బాబులేనండీ! చూసారా! తమాషా— నాకేమో పాపలంటే పిచ్చి ప్రాణం. మీకు బాబు పుట్టాలని వుంటుంది. అవునా! నాకిద్దరూ బాబులే" మళ్ళీ అదేమాట ఒత్తి పలికాడు.

అతడి మాట వినీ విననట్లుగా లేచి మధ్య బెర్త్‌లో పడుకుని నిద్రపోతున్న పిల్లల్ని చూసి కూ

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ
రెండో పేజీ చదువుతున్నారు.

ర్పుంది.

"రాత్రంతా మీరిలాగే నిద్ర పోకుండా... పాపల్ని చూసుకుంటూ వుంటారా!"

"క్రింద పడిపోతారని భయమండీ! మావారైతే... జర్నీలో... కన్ను మూయకుండా పిల్లల్నీ— లగేజ్‌నీ చూసుకుంటూ వుంటారు. వారికి లీవ్ దొరకనందున నాకు తప్పలేదీ డ్యూటీ!" పడుకుని కళ్లు మూసుకుంటూ అంది.

అతడు మాత్రం కన్నార్పకుండా ఆమెవంకే చూస్తున్నాడు.

టైం పన్నెండు దాటింది— అప్పటికే... ప్యాసింజర్స్ అంతా గాఢ నిద్రలో కూరుకుపోయి వున్నందున— ఆ కంపార్టుమెంటంతా నిశ్శబ్దంగా వుంది.

పరిమళకి ఇబ్బందిగా అన్పిస్తుంది... కళ్ళు తెరిస్తే చాలు! అతడామె వంకే చూస్తున్నాడు... తుంటరి పోజులిస్తూ...

పేరుకి— పెద్ద ఆఫీసర్! ఛీ! కాడితే సభ్యతగా వుండదేమో! అనుకుంటూ ఆలోచిస్తుందామె!

"మీరేమో! హాయిగా నిద్ర పోతున్నట్లున్నారు... నాకైతే నిద్ర రావట్లేదండీ!" మత్తుగా అన్నాడు, ఆమెకు విన్పడేలా!

ఒళ్లు ఝల్లుమంది— తితడి గొంతులోని అపస్వరాన్ని పసిగట్టిన పరిమళకి.

త్వరగా— తెల్లారితే బావుణ్ను. పదే పదే అనుకోసాగిందామాటని.

కళ్ళు తెరవాలన్నా భయం. అతడివైపు తిరగాలన్నా భయం— టాయిలెట్ కెళ్లాలంటే మరీ భయం!

కత్తుల బోనులో ఇరుక్కుని వూపిరాడనట్లుగా వుందామె పరిస్థితి.

"అనీజీగా కదులుతున్నారు. మీ హజ్‌బెన్డ్ గుర్తొస్తున్నారా!"

"..."

"నాకు మా ఆవిడ మాత్రం గుర్తు రావట్లేదు— మరి ఎవరికోసం తపించిపోతున్నారని— అగడరేం! మీకోసమే!" కొంటెగా నవ్వుతున్నాడు మీసాలను సవరించుకుంటూ.

మరుగ్గా— అతడి వంక చూసి తల తిప్పేసుకుంది.

ఓ అయిదు నిమిషాలు మౌనంగా గడిచాక...

"మేడమ్! నా దగ్గర వాటర్ అయిపోయాయి— మీ 'నీళ్ళు' తాగమంటారా!" అంటూ ఆమె రెస్పాన్స్‌కై వెయిట్ చేయక— అతడే లేచి ఆమె పడుకున్న సీట్‌కిందకి వంగి— వాటర్ జగ్‌ని లాగాడు.

అలా లాగడంతో ట్రైన్ వూపుకి... పడబోతున్నట్లుగా





ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.

యాక్ట్ చేస్తూ ఆమె మీదకి ఒరిగి... ఆ ఎత్తయిన గుండెల్ని నైస్‌గా టచ్ చేస్తూ... వెంటనే నిలదొక్కుకుంటూ మరుక్షణంలో సారీ చెబుతూ వాటర్ తాగి పడుకున్నాడు.

వంటరిగా జర్నీ చేయడం ఇదే ఫస్ట్ టైం

తోడు లేందే వెళ్లొద్దనీ... మరో నాలుగు రోజులాగితే వీలు చూసుకుని సెలవు పెట్టి— మీవారే వస్తారనీ— అమ్మ చెబుతున్నా— వినకుండా బయలుదేరాను.

ట్రైన్లో హాయిగా పడుకుని— తెల్లారేపాటికంతా— దిగిపోవచ్చునుకున్నానే గానీ!

ఇలా— ఈ కీచకుడి బారిన పడతాననీ— మెంటల్ టెన్షన్‌కి లోనవుతాననీ కలలో కూడా అనుకోలేదు.

''అన్నట్టు! జర్నీలో పిల్లల్ని మీవారే చూసుకుంటూ వుంటారన్నారుగా! నేనూ అంతే— ఫ్యామిలీతో వెళ్లేటప్పుడు... మా హజ్‌బెన్డ్ 'లాగే' చూసుకుంటాను—

అలాంటప్పుడు నేనూ మీ హజ్‌బెన్డ్‌ని కానా! ఐ మీన్... మా ఇద్దరి వైపూ...''

విననట్టు కళ్లు మూసుకుని పడుకుంది.

''యెస్! అనండి. నేను... మీ వార్ని... కానా! ఐ మీన్..'' బదులివ్వకుండా అటు తిరిగి పడుకుందామె.

తెల్లవారింది... ట్రైన్ లింగంపల్లి దాటింది.

హ్యాండ్‌బ్యాగ్‌లోంచి దువ్వెన తీసి పిల్లలిద్దరికీ బాబ్డ్‌హైర్ సరిచేసి ... తనూ తల దువ్వుకుని హైర్స్‌ని వదిలి రబ్బర్ బ్యాండ్ వేసుకుంది.

పిల్లలతో మాట్లాడుతూ ఆమెనో కంట గమనిస్తూనే వున్నాడు. బేగంపేట వస్తుంది కాబోలు— పిల్లలిద్దరూ— దూరాన ల్యాండైన ఫ్లయిట్స్‌వంక చూస్తున్నారు.

''రాత్రి అడిగిందానికి మీరు మౌనంగా వుండిపోయారు— ఆ మౌనాన్ని అర్ధాంగీకారంగా రిసీవ్ చేసుకోనా! పూర్తాంగీకరమని వుప్పొంగిపోనా!

ఐ మీన్... మీరు యెస్! అంటే! మిమ్మల్ని పొందగల్గే అదృష్టం— నా ఒక్కడి స్వంతమేననుకుని— సంబరపడిపోతూ— ఖరీదైన— ప్రజెంటేషన్స్‌తో— ఈరోజే మీ అడ్రస్ పట్టుకుని— వస్తాను... మీ ఒడిలో కాస్సేపు ఈ ప్రపంచాన్నే మరచిపోయేందుకు— ప్లీజ్! టెల్ మీ...''

తల వంచుకుని— భూమి పేజీలు తిరగేస్తున్న ఆమె— వింటున్నదో లేదో పట్టించుకోకుండా లేసన్

ఈ పేజీతో
సెంటర్ సెన్సేషన్
కథ అయిపోతుంది.
చదవడం అయిపోగానే
(అవసరం అనుకుంటే)
దాచేసుకోండి

లా చెప్పేస్తున్నాడు— ఆమెకే విప్పదేలా!

ట్రైం చూసింది... బేగంపేట వదిలి నాంపల్లివైపు పరుగులు తీస్తుంది— రాయలసీమ!

గమ్యం— దగ్గరవుతుండడంతో— అతడిలో టెన్షన్ పెరిగిపోతోంది.

ఆమె పెదవి విప్పకపోవడంతో— అతడిలోని ఆతృత మరీ ఉధృతమైపోతోంది.

"చెప్పండీ!" నిముషానికోమారు గుర్తు చేస్తూనే వున్నాడు.

'కీచ్'మంటూ ఆగిపోయింది నాంపల్లి స్టేషన్‌లో.

ఆమె సూట్‌కేస్ చేతపట్టుకుని పిల్లలతో దిగింది.

అతడూ— ఆమెతోపాటు దిగి— ఆమె సమాధానానికై వేచి చూస్తున్నాడు— ఆమెకి దగ్గరగా నించుని.

"మమ్మీ! అదిగో డాడీ!"

అటు తిరిగి చూసింది... నవ్వుతూ వస్తున్నాడు— అతడి వెనుక— మరొకావిడ— వస్తుందిటే!

అతడు దగ్గరకొచ్చి... పరిమళని చూసి— ప్రయాణం ఎలా జరిగింది— అల్లరితో— పిల్లలు... నిన్నేమైనా విసిగించారా! అంటూ చిన్న పాపని ఎత్తుకుని మరో చేత్తో ఇంకో పాపని— దగ్గరకు తీసుకున్నాడు.

"నువ్వెందుకొచ్చావిక్కడికి!" కళ్యాణ్ భృకుటి ముడివడిందామెని చూడగానే!

"ఏం చెయ్యనండీ! మీరొస్తున్నట్లు ఫోన్లో చెప్పగానే! డాడీని రిసీవ్ చేసుకుందాం రా! మమ్మీ అని పిల్లలు గొడవ చెయ్యడం మొదలు పెట్టారు

మీరు క్యాంపెళ్లి చాలా రోజులైపోయేప్పటికి— మిమ్మల్ని చూడందే— వుండలేకపోయారు" ఆవిడ కళ్ళల్లో అతడిపై ఆరాధన స్పష్టంగా కన్పిస్తోంది.

"అల్లంత దూరంలో ట్రైన్ కన్పించగానే— అదిగో డాడీ అంటూ ఎదురు పరుగెట్టాడు... మన చిన్నాడు.

సమయానికి ఈ అన్నయ్యగారు వీడ్నందుకుని వుండకపోతే పట్టాలపై పడిపోయుండేవాడు—

మన బాబుని పట్టుకునేందుకు పరుగెట్టడంలో... అన్నయ్యగారి కాలికి ఎదురు దెబ్బ తగిలి— వేలు చితికిందండీ— పాపం!" అంది బాధపడ్తూ.

"దాన్దేముంది చెల్లెమ్మా!: ఆ! ఈవిడే మా శ్రీమతి."

"వీరు మావారు" నమస్కార ప్రతి నమస్కారాలయ్యాక ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోబోయేంతలో అప్పుడు పెదవి విప్పింది— పరిమళ!

"కళ్యాణ్‌గారూ! రాత్రినుండి— నేను మీ హజ్‌బెన్డ్‌ని కదా! ఎస్ అనండీ! ఐమీన్... ఐమీన్ అంటూ చూపులతో చంపేస్తూ మాటలతో వేధించుకు తింటూ— ఆ బులపాటం తీర్చుకునేంత వరకూ నా కోసమే తపించిపోతున్నానడం... ఐమీన్— ఊరకుక్కలాంటి మీకు— పరాయి ఆడదాన్ని తోబుట్టువులా భావించి గౌరవించే నా భర్తకీ—


నక్కకీ— నాగలోకానికీ వున్నంత తేడా వుంది—"

ఆమెవైపు తిరిగి—

"సాటి ఆడదాని మనసు నొప్పించినందుకు నన్ను క్షమించమ్మా! ఇలాంటివాళ్లని చాటుగా చెప్పుతో కొట్టినా— 'థూ!' అని వుమ్మేసినా బుద్ధిరాదు.

అందుకే! నీ భర్తకీ— తగిన గుణపాఠం చెప్పేందుకే ఇలా పబ్లిగ్గా దులపాల్సొచ్చింది.

వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్ *




"నేను గానీ నిన్ను ముద్దుపెట్టుకోబోతే అరుస్తావా పద్మా?" అడిగాడు గోపీ.

"ఏం నేనరిస్తే తప్పు నువ్వు ముద్దెట్టుకోలేవా గోపీ?" అడిగింది పద్మ.

—పద్మశ్రీ (మాణిక్యారం)



పనిలేని జనాలంతా పనికట్టుకుని పత్రికల ఆఫీసులకి వెళ్ళి నా మీద లేనిపోనివి ఎన్నో చెప్తుంటారు. ఇవన్నీ నాకు తెలుస్తూనే ఉంటాయి.

రోడ్డు మీద ఏనుగు పోతుంటే కుక్కలు మొరుగుతాయి. నా విషయం అంతే... అవేవీ నేను పట్టించుకోను.

నేను కనుక అలాంటి వాటికి జవాబు ఇస్తే అనవసరంగా నేనే వాళ్ళకి ఫ్రీ పబ్లిసిటీ ఇచ్చినట్టు అవుతుంది.

అందుకే నా నోరు విప్పను అంటాడు వినోద్‌ఖన్నా.

—చింజమూరి కృష్ణమూర్తి

ఫ్రీ రూమర్స్

